క్లుప్తంగా

కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

నిర్మల్‌ఖిల్లా: తమ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని జిల్లా కేంద్రంలోని గాయత్రి టౌన్షిప్ కాలనీసంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం ఆయనను కలిసి సమస్యలు విన్నవించారు. అంతర్గత రోడ్లు కంకర తేలి అధ్వానంగా ఉన్నాయని సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. లో వోల్టేజీ విద్యుత్ సమస్య తరచూ ఉత్పన్నమవుతుందని, నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించాలని, వీధి దీపాలు సమకూర్చాలని పేర్కొన్నారు. ఇంకా తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాలనీ సంక్షేమ కమిటీ అధ్యక్షులు వై.రమణారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి కిరణ్ లతోపాటు కాలనీ వాసులు గోపాల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, భూమారెడ్డి, రఘునాథ్, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, కార్తీక్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



భూషణ్‌ను సన్మానిస్తున్న ముస్లిం నాయకులు

కడెం: ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పడిగెల భూషణ్(భూమన్న)ను మండల కేంద్రానికి చెందిన బాబాసేట్, రహీం, మునీర్ సోమవారం సన్మానించారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెంకల శ్రీనివాస్, తక్కల్ల సత్తెన్న తదితరులు ఉన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన లాయర్ అల్లూరి మల్లారెడ్డిని జిల్లా దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. సంఘం నాయకులు దరువు భోజన్న, మిర్యాల ధర్మపురి, గందం లక్ష్మణ్ పాల్గొన్నారు.

నేడు వీరహనుమాన్ విజయయాత్ర

ఖానాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి జగన్నాథ్‌రావు చౌరస్తా వరకు గల ప్రధాన రహదారితోపాటు పలు వీధుల్లో మంగళవారం వీరహనుమాన్ విజయ యాత్ర నిర్వహించనున్నట్లు బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు. కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి తదితర ప్రముఖులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రధానవీధుల వెంట జరిగే భారీ విగ్రహం విజయ యాత్రకు హిందూ బంధువులు తరలిరావాలని కోరారు.

దగ్ధమైన వడ్రంగి షెడ్ల పరిశీలన

కుంటాల: మండలంలోని ఓలా గ్రామానికి చెందిన వేల్పూర్ రాజశేఖర్, రంజిత్, రాకేశ్‌లకు చెందిన వడ్రంగి షెడ్లు శనివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.34 లక్షల ఆస్తినష్టం జరిగిన విషయం తెలిసిందే. కాగా సోమవారం ఘటన స్థలాన్ని ఆర్‌ఐ రాజేశ్వర్ పరిశీలించి వివరాలు సేకరించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు.

యువకులకు సన్మానం

కుంటాల: మండల కేంద్రానికి చెందిన ప్యాదరి గజ్జారాం, అరిగెల పండరి కుమారులు శ్రీనివాస్, అరుణ్‌లు ఇటీవల అగ్నివీర్‌కు ఎంపికయ్యారు. స్థానిక శ్రీఉమామహేశ్వర ఆలయంలో గ్రామస్తులు సోమవారం వారిని సన్మానించి అభినందించారు. ఉపాధ్యాయులు తాటి సోమేశ్వర్, కొత్తకాపు నారాయణ, వివేకానంద్, చిప్ప సంజీవ్, గ్రామస్తులు దత్తాద్రి, శ్రీనివాస్, గంగాప్రసాద్, శ్రీనివాస్, ప్రభాకర్, గణేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు దుకాణాలకు వేలం



వేలం వేస్తున్న అధికారులు

సోన్: మండలంలోని న్యూవెల్మల్ పంచాయతీ పరిధిలో ఆరు దుకాణ సముదాయాలకు సోమవారం వేలంపాట నిర్వహించారు. సంవత్సర కాల పరిమితి కోసం వేలం వేయగా రూ.1,65,600ల ఆదాయం సమకూరిందని కార్యదర్శి భూపాల్‌రెడ్డి తెలిపారు. వేలం సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యదర్శులు నాగచంద్ర భూషణ్‌రెడ్డి, లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్



తానూరు: కోలూరు గ్రామంలో..



సారంగాపూర్: ఈద్గా వద్ద..



కుభీర్: ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



లోకేశ్వరం: రాజురలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



ముధోల్‌లో ప్రార్థనలు చేస్తూ..

జిల్లాలో రంజాన్ పండుగను సోమవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఉదయం ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకొన్నారు. ఖానాపూర్‌లో ఈద్గా వద్ద ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, పార్టీల నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కడెంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వాజీద్‌ఖాన్ ఇంటికి వెళ్లారు. గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్ద గల ఈద్గా, భైంసాలోని పలు మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఎండీ జాబీర్ అహ్మద్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రామారావుపటేల్, మాజీ ఎమ్మెల్యేలు బి.నారాయణ్‌రావుపటేల్, జి.విఠల్‌రెడ్డి వారివారి కార్యకర్తల ఇళ్లకు వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకున్నారు. ఖానాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకుడు డాక్టర్ కేహెచ్ ఖాన్ ఇచ్చిన విందులో హిందూ ఉత్సవసమితి నాయకులు పాల్గొన్నారు. వివిధ చోట్ల స్నేహితులను ఇంటికి పిలిచి షీర్ ఖుర్మా (సేమియా)తో విందు ఏర్పాటు చేశారు. ఈద్గాలు, మసీదుల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖానాపూర్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



కడెంలో ముస్లిం నాయకులతో ఎమ్మెల్యే బొజ్జు పటేల్



శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు



కుంటాలలో..



ముధోల్‌లో..



లక్ష్మణచాందలో..



భైంసా మండలం పేండ్‌పెల్లిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

వ్యవసాయాధికారుల ఫోన్ నంబర్లు

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా వ్యవసాయశాఖలో పనిచేస్తున్న డీఏవో, ఏడీఏ, ఏవోల ఫోన్ నంబర్లు నేటి నుంచి మారనున్నాయి. కొత్తగా ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సిమ్‌లను సంబంధిత అధికారులకు అందజేశారు. ఇదివరకు ఉన్న ఫోన్ నంబర్లు పనిచేయవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్ తెలిపారు.

అధికారి	బాధ్యత	పనిచేసే స్థలం	సెల్
పి.అంజిప్రసాద్	డీఏవో	నిర్మల్	89777 51748
వి.విద్యాసాగర్	ఏడీఏ	నిర్మల్‌రూరల్	89777 51781
ఎస్.వీణ	ఏడీఏ	భైంసా	89777 51782
బి.వినయ్‌బాబు	ఏడీఏ	ముధోల్	89777 51783
బి.సుజాత	ఏడీఏ	ఖానాపూర్	89777 51784
బి.నాగరాజు	ఏవో	నిర్మల్‌అర్బన్	89777 51918
ఏ.వసంత్‌రావు	ఏవో	నిర్మల్‌రూరల్	89777 51850
జి.వినోద్‌కుమార్	ఏవో	సోన్	89777 51917
అహ్మద్‌ఏకార్	ఏవో	సారంగాపూర్	89777 51920
డి.రాజశేఖర్‌రెడ్డి	ఏవో	దిలావర్‌పూర్	89777 51922
డి.రామచందర్‌రావు నాయక్	ఏవో	నర్సాపూర్(జి)	89777 51923
ఏ.వసంతరావు	(ఇన్‌చార్జి)ఏవో	లక్ష్మణచాంద	89777 51924
జాదవ్ సంధ్యారాణి	ఏవో	మామడ	89777 51925
మస్కరి గణేశ్	ఏవో	భైంసా	89777 51753
డి.విక్రమ్	ఏవో	కుంటాల	89777 51845
బి.సారిక	ఏవో	కుభీర్	89777 51844
ఎస్.జగదీశ్వర్	ఏవో	ఖానాపూర్	89777 51916
పి.దినేశ్	ఏవో	కడెం	8977751846
ఎన్.నవీన్	ఏవో	పెంబి	89777 51749
ఈ.మానస	ఏవో	దస్తురాబాద్	89777 51847
డి.రచన	ఏవో	ముధోల్	89777 51755
ఆర్.మనీషా	ఏవో	తానూరు	89777 51770
ఎస్.శ్రీకర్	ఏవో	బాసర	89777 51750
కే.గిరిరాజ్	ఏవో	లోకేశ్వరం	89777 51771

డ్రోన్ల వినియోగంపై ఆసక్తి



డ్రోన్ ఆపరేటింగ్ చేస్తున్న యువ రైతులు

దిలావర్‌పూర్: ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో రోజురోజుకీ వస్తున్న మార్పులకు అనుగుణంగా అన్నిరంగాలు నవీకరణపై దృష్టిని సారిస్తున్నాయి. అందులో ప్రధాన వ్యవసాయరంగం సైతం నూతన ఒరవడులు సృష్టించుకుని దానికంటూ అవసరమయ్యే ప్రత్యేక అవసరాలు సైతం రైతులకు సులభతరం చేసేందుకు అన్ని యంత్రాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇందులో భాగంగా పంటలకు సకాలంలో ఎరువులు, క్రిమిసంహారక, పోషకాలను సమపాళ్లలో అందించేందుకు డ్రోన్లు సైతం పల్లెల్లో అందుబాటులోకి వచ్చాయి. రైతుల సమయం, ఆర్థిక వెసులబాటుకు డ్రోన్లు దోహదపడుతుండడంతో అవి రైతులకు నేస్తాలయ్యాయి. ఈనేపథ్యంలో గ్రామీణప్రాంతాల్లో డ్రోన్ విని యోగం విరివిగా పెరుగుతుండడంతో స్థానిక యువత సైతం తమ ఉపాధి కోసం వీటి ఆపరేటింగ్‌పై దృష్టిని సారించారు. వీటిని నియంత్రిస్తూ తాము ఉపాధి పొందవచ్చనే ఉద్దేశంతో ఈ డ్రోన్ ఆపరేటింగ్‌పై శిక్షణ పొందుతున్నారు. దిలావర్‌పూర్‌లో ఇటీవల ఖాళీ మైదానంలో డ్రోన్ల వినియోగం, వాటి ద్వారా నిర్వర్తించే పనులపై స్థానిక యువ రైతులు ఆసక్తిగా శిక్షణ పొందారు. వాటిని ఎలా ఆపరేటింగ్ చేయాలో నేరుగా శిక్షణ అందించారు. స్థానికంగా వాటిని తీసుకువచ్చిన రైతులు మరికొంత మంది యువ రైతులకు డ్రోన్ ఆపరేటింగ్‌ను నేర్పించారు. ఇందులో యువత ఆసక్తిగా పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్యే

కడెం: మండలంలోని బాబానాయక్‌తండా పంచాయతీ పరిధి గంగన్నపేట్‌కు చెందిన కోవ కౌసల్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఈమె భర్త తన ఇద్దరు చిన్నారులతో కలిసి సోమవారం ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌ను కలిశారు. స్పందించిన ఎమ్మెల్యే మానవత దృక్పథంతో 'వెడ్మ ఫౌండేషన్'ద్వారా రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు.

ఆలయంలో పూజలు

కుంటాల: మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో అంజన్న భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు వినయ్ పాండే ఆధ్వర్యంలో ఉమామహేశ్వరునికి అభిషేకం, అలంకరణ, అర్చన, హారతి కార్యక్రమాలు చేపట్టారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బాసర బస్టాండ్‌లో సర్వే



వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్టీసీ అధికారులు

బాసర: బస్సు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి బాసర బస్టాండ్‌లో భైంసా డిపో మేనేజర్ హరిప్రసాద్ సోమవారం సర్వే చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులకు సర్వే నివేదిస్తామన్నారు. కంట్రోలర్ చంద్రశేఖర్, లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: నియోజకవర్గంలోని నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్, మామడ, లక్ష్మణచాంద, సోన్, సారంగాపూర్, నర్సాపూర్(జి), దిలావర్‌పూర్ మండలాలకు చెందిన 137 మంది లబ్ధిదారులకు రూ.45 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణగౌడ్, పట్టణ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

శోభాయాత్ర గోడ ప్రతులు విడుదల

నిర్మల్‌చైన్‌గేట్: శ్రీరామనవమి పురస్కరించుకొని నిర్వహించే శ్రీరామ, వీర హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం గోడ పత్రాలను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో హిందూవాహిని జిల్లా సహ సంయోజక్ కందుల హరీశ్, పట్టణ అధ్యక్షుడు మంద పవన్, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు జాదవ్ విఠల్, నగర అధ్యక్షుడు ముప్పిడి రవి, బజరంగదళ్ పట్టణ అధ్యక్షులు కూన సతీశ్, మరిపెద్ది మహేశ్, సాయి దేశ్‌పాండే, బద్రి సాయి, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' సమస్యలు పరిష్కరిస్తాం



వాటర్ ట్యాంక్‌లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఖానాపూర్: పట్టణంలోని డబుల్ బెడ్రూం కాలనీలో సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. కుమురం భీం చౌరస్తాలోని కాలనీలో బీ1, బీ2, బీ3, బీ6, బీ7తో పాటు సీ5, సీ6 బ్లాక్‌లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ వాటర్ సమస్య కారణంగా బోర్లు పడడం లేదని పలువురు ఎమ్మెల్యేకు తెలిపారు. నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాలనీ మహిళలు స్వయం సహాయక సంఘం గ్రూప్‌లుగా ఏర్పడితే వారికి ఫిల్టర్‌వాటర్ ప్లాంట్ యూనిట్లను డీఆర్‌డీఏ ద్వారా అందేలా చూస్తామన్నారు. తద్వారా తక్కువ ధరకే నీటిని కొనుగోలు చేయవచ్చని వివరించారు. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రం, రేషన్ షాపును తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని కాలనీవాసులు విన్నవించారు. అనంతరం కాలనీలోని 110 ఎకరాల ప్రభుత్వ స్థలంలో గతంలో ముస్లింల ఈద్గా ప్రార్థనల కోసం కేటాయించిన రెండెకరాల భూమిని పరిశీలించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నం సత్యం, నాయకులు ముషీర్, షాకిర్ తదితరులు ఉన్నారు.

'రాజీవ్ యువవికాసం' దరఖాస్తు గడువు పెంచాలి



మాట్లాడుతున్న ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు తొడసం శంభు

నిర్మల్‌చైన్‌గేట్: రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి చేసినందున కార్డు లేని పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంభు తెలిపారు. జిల్లాకేంద్రంలోని వైఎస్సార్ కాలనీలో సోమవారం మాట్లాడారు. పథకాల అమలుకు నిబంధనలు విధించడంతో ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన ఎంతో మంది ప్రభుత్వ సహాయాన్ని పొందలేకపోతున్నారన్నారు. కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం పేదలు తహసీల్దార్ కార్యాలయం జట్టూ తిరుగుతున్నారన్నారు. రేషన్ కార్డులు పెండింగ్‌లో ఉండడంతో కార్డు లేనిది ఆదాయం సరిఫికెట్లు ఇవ్వడం లేదని తెలిపారు. ఈనేపథ్యంలో దరఖాస్తు గడువు పెంచాలని కోరారు. ప్రభుత్వ పథకాలు కేవలం రాజకీయ ప్రచారంగా మిగిలిపోకుండా అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. శంభు సోయం, సూర్యబాన్, భీంరావు, అర్జున్ పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల ఆక్రమణ విరమించుకోవాలి

భైంసాటౌన్: హెచ్‌సీయూ భూముల ఆక్రమణను రాష్ట్రప్రభుత్వం విరమించుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మహేందర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్, నాయకులు దుర్గ, చంద్రమౌళి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





భైంసాటౌన్: సుందరీకరణలో భాగంగా పట్టణంలోని పలు కూడళ్లలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఫౌంటెయిన్లు ఏర్పాటు చేశారు. మున్సిపల్ చౌరస్తా, టిప్పుసుల్తాన్ చౌరస్తా, బస్టాండ్ వద్ద రూ.లక్షలు వెచ్చించి వివిధ ఆకృతుల్లో నిర్మించారు. పాలకవర్గం ఉన్నరోజుల్లో మున్సిపల్ సిబ్బంది తరచూ వీటి నిర్వహణ చేపట్టేవారు. రాత్రివేళల్లో ఆయా ఫౌంటెయిన్ల వద్ద విద్యుత్ లైట్లతో అందంగా ఆకట్టుకునేవి. అయితే, కొద్దిరోజులుగా మున్సిపల్ అధికారులు వీటి నిర్వహణ మరిచారు. దీంతో ప్రస్తుతం ఆయా కూడళ్ల వద్ద ఫౌంటెయిన్లలో నీరు మార్చక కంపుకొడుతున్నాయి. నిర్వహణ లేక ఫౌంటెయిన్ పరికరాలు చెడిపోయే అవకాశముంది. మున్సిపల్ అధికారులు పట్టించుకుని ఫౌంటెయిన్ల నిర్వహణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.